www.vishalabharati.com
epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్
01 నవంబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD

తెలుగు దినపత్రిక



## పట్నంలో కాంగ్రెస్‌కు షాక్

రెబల్‌గా బరిలో మర్రి నిరంజన్‌రెడ్డి

2



## టీం సాయిప్రసాద్ జోలికి రావొద్దు

బీజేవైఎం జాతీయ కోశాధికారి సాయిప్రసాద్ ను భయభ్రాంతులకు గురి చేస్తే సహించేది లేదని మాజీ సైనికుల అసోసియేషన్ సభ్యులు మోహన్ పాటక్ నవీన్ ముదిరాజ్ హెచ్చరించారు.

3



కాంగ్రెస్ పార్టీకి పానుగంటి మహేష్ కుమార్

## రాజీనామా?

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఏ బ్లాక్ ఎస్సి సెల్ అధ్యక్షుడు పానుగంటి మహేష్ కుమార్ రాజీనామా చేస్తున్నట్టు స్థానికంగా చర్చ సాగుతుంది. మహేష్ ఏ బ్లాక్ ఎస్సి సెల్ అధ్యక్షుడు కొన్ని సంవత్సరాలుగా పార్టీ కార్యక్రమంలో చురుగ్గా

3



## శంకరన్న గెలుపుకై కృషి చేద్దాం

- రాములు గౌడ్
- కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం
- ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న సీనియర్ నాయకులు

3






# విద్యార్థుల జీవితాలకు అధ్యాపకులు దిక్సూచి

## గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్

- గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర్య రాజన్
- ఘనంగా ఓయూ 83వ స్నాతకోత్సవం
- 1024 మంది విద్యార్థులు పీహెచ్డీ పట్టాలు,57 మందికి గోల్డ్ మెడల్స్
- ప్రతి ఒక్కరూ కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకోవాలి
- ఓయూ పూర్వ విద్యార్థి అడోబ్, అధ్యక్షుడు శంతను నారాయణ్

**సికింద్రాబాద్, విశాలభారతి:**

ఉస్మానియా విశ్వవిద్యాలయం 83వ,స్నాతకోత్సవం మంగళవారం ఓయూ ఠాగూర్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయ పరిధిలో ఆయా విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మరో 58 మంది విద్యార్థులు వర్శిటీ ఛాన్స్లర్, రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ చేతుల మీదుగా బంగారు పతకాలు అందజేశారు. ఓయూ క్యాంపస్ లోని ఇంజినీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థి ప్రపంచంలోనే అత్యుత్తమ కంపెనీల్లో ఒకటైన అడోబ్, అధ్యక్షుడిగా, ముఖ్య కార్యనిర్వహణాధికారి స్థాయికి ఎదిగిన శంతను నారాయణ్ కు గౌరవ డాక్టరేట్ అందజేశారు. గవర్నర్ చేతుల మీదుగా ఆయన గౌరవ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. పీహెచ్డీ పూర్తి చేసిన 1024 మంది విద్యార్థులు ముఖ్య అతిథి శంతను నారాయణ్, ఓయూ వీసీ ప్రో. రవిందర్ చేతుల మీదుగా పట్టాలు అందుకున్నారు. విద్యార్థుల ఉత్తేజం, కేరింతలతో ఠాగూర్ ఆడిటోరియం పరిసరాలు పండుగ వాతావరణం నెలకొంది. ఓయూ ఛాన్సలర్, గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ మాట్లాడుతూ. ఓయూ స్నాతకోత్సవం ద్వారా అడోబ్ సీఈఓ శంతను నారాయణ్ ను కలవటం సంతోషంగా ఉందని అన్నారు. వరుసగా మూడు సంవత్సరాలు స్నాతకోత్సవం నిర్వహించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. క్రమం తప్పకుండా విద్యాసంస్థలు స్నాతకోత్సవాలు జరుపుకోవాలని సూచించారు. ఎంతో మంది ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన అధ్యాపకులకు తలవంచి నమస్కరిస్తున్నాని అన్నారు. విద్యార్థుల జీవితాలకు అధ్యాపకులు దిక్సూచిగా నిలుస్తారని చెప్పుకొచ్చారు. జీవితం సవాళ్లతో కూడుకుంటుందని ప్రతి సవాల్ ను అధిగమించినప్పుడే అద్భుతాలు సృష్టించగలమని అన్నారు. ఎలాంటి సందర్భంలోనైనా అత్మస్థైర్యాన్ని కోల్పోవద్దని ప్రతి సందర్భంలోనూ ధైర్యంతో,

..మిగతా |2| లో

## బాబు విడుదల శుభపరిణామం



- ఓయూలో 1116 కొబ్బరికాయ కొట్టిన సీబీఎన్ ఫ్యాన్స్
- తలారి శ్రీనివాసరావు
- బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్న ఫ్యాన్స్

**సికింద్రాబాద్, విశాలభారతి:** నారా చంద్రబాబు నాయుడు విడుదలైతే 1116 కొబ్బరికాయలు కొట్టి మొక్కున్న చంద్రబాబు నాయుడు ఫ్యాన్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు, ఓయూ పరిశోధన విద్యార్థి తలారి శ్రీనివాసరావు మంగళవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటం ఎదుట 1116 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా బాబు

..మిగతా |5| లో



## ఎల్బీనగర్‌లో తిరుగుబాటు షురూ..

### కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీ గౌడ్

**ఎల్బీనగర్, విశాల భారతి:** ఎల్బీనగర్ నియోజకవర్గంలో తమకు ప్రత్యర్థే లేదని ప్రచారం చేసిన అధికార పార్టీ నేతలు .. తాజాగా రోజుకో లీడర్, క్యాడర్‌కారు దిగుతుండడంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. బీఆర్ఎస్‌క్యాడర్‌వందల సంఖ్యలో హస్తం గూటికి చేరుతుండడంతో పార్టీ దిక్కుతోచని స్థితిలో పడింది. మంగళవారం నియోజకవర్గం లోని మన్సూరాబాద్ డివిజన్ లో దిండు ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో దాదాపు 500 మంది కార్యకర్తలు

..మిగతా |2| లో



# పట్నంలో కాంగ్రెస్‌కు షాక్

## రెబల్‌గా బరిలో మర్రి నిరంజన్‌రెడ్డి



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు భారీ షాక్ తగిలే ప్రమాదం పొంచి ఉంది. కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పీసీసీ సభ్యులు మర్రి నిరంజన్‌రెడ్డి కాంగ్రెస్ రెబల్‌గా బరిలోకి దిగే సూచనలు కన్పిస్తున్నాయి. మంగళవారం ఇబ్రహీంపట్నంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో తన అనుచరులు, ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ బలోపేతానికి ఎంతో కృషి చేశానన్నారు. యువతకు, పేద ప్రజలకు అండగా ఉండి సేవలందించానన్నారు. కరోనా సమయంలో ప్రజలకు అండగా ఉన్నానని తెలిపారు. నిత్యం ప్రజల్లో ఉండే అభ్యర్థికి కాకుండా, ఎన్నికల సమయంలోనే వచ్చే నాయకులకు టికెట్ ఇవ్వడం దారుణమన్నారు. కాంగ్రెస్ బీఫామ్ కోసం ఇంకా ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. తనకు టికెట్ రాలేదని ఎవరూ అధైర్యపడొద్దని, మరో రెండు రోజుల్లో ప్రజల మద్దతుతో ముందుకొస్తానన్నారు. ఏదేమైనా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉండటం ఖాయమన్నారు నిరంజన్‌రెడ్డి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, ఎంఎన్ఆర్ యువసేన సభ్యులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎల్బీనగర్‌లో తిరుగుబాటు షురూ..

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీ గౌడ్



**ఎల్బీనగర్, విశాల భారతి:** ఎల్బీనగర్ నియోజకవర్గంలో తమకు ప్రత్యర్థే లేదని ప్రచారం చేసిన అధికార పార్టీ నేతలు .. తాజాగా రోజుకో లీడర్, క్యాడర్‌కారు దిగుతుండడంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. బీఆర్ఎస్‌క్యాడర్‌వందల సంఖ్యలో హస్తం గూటికి చేరుతుండడంతో పార్టీ దిక్కుతోచని స్థితిలో పడింది. మంగళవారం నియోజకవర్గం లోని మన్సూరాబాద్ డివిజన్‌లో దిండు ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో దాదాపు 500 మంది కార్యకర్తలు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. వారినీ ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీగౌడ్ సాదరంగా ఆహ్వానించి హస్తం కండువాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మధుయాష్కీ మాట్లాడుతూ .. రాష్ట్రంలో అధికార పార్టీపై తిరుగుబాటు మొదలైందని, అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పి అమలు కానీ వాగ్దానాలు చేయడం అధికార పార్టీకి పరిపాటి అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం సొంత లాభం కోసం పార్టీలు మారుతున్న నాయకులకు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో సామ మహేశ్వర్ రెడ్డి, శంకర్, సంతోష్, జానకి,రాణి పార్వతి, రామచంద్రం కాంగ్రెస్ మైనార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాకల్టీ ఆఫ్ ఇంజనీరింగ్ లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ లో ఆప్టిమైజింగ్ ద షెడ్యూలింగ్ స్ట్రాటజీస్ ఇన్ ఫాగ్ కంప్యూటింగ్ అనే అంశం మీద ప్రొఫెసర్ పర్వతనేని ప్రేమ్ చంద్ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను పోటు నారాయణ డాక్టరేట్ పట్టా పొందారు. ఈ సందర్భంగా అమ్మ నాన్నలకు, సహచరి కీర్తి, కూతురు బన్విక , కుటుంబ సభ్యులకు, ప్రొఫెసర్లకు, స్నేహితులకు, ఉద్యమ సహచరులకు ధన్యవాదాలు తెలిపారు.







# విద్యార్థుల జీవితాలకు అధ్యాపకులు దిక్సూచి

- గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్
- ఘనంగా ఓయూ 83వ స్నాతకోత్సవం
- 1024 మంది విద్యార్థులు పీహెచ్డీ పట్టాలు,57 మందికి గోల్డ్ మెడల్స్
- ప్రతి ఒక్కరూ కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకోవాలి
- ఓయూ పూర్వ విద్యార్థి అడోబ్, అధ్యక్షుడు శంతను నారాయణ్

**సికింద్రాబాద్, విశాలభారతి:** ఉస్మానియా విశ్వవిద్యాలయం 83వ,స్నాతకోత్సవం మంగళవారం ఓయూ ఠాగూర్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయ పరిధిలో ఆయా విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మరో 58 మంది విద్యార్థులు వర్సిటీ ఛాన్సలర్,రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ చేతుల మీదుగా బంగారు పతకాలు అందజేశారు. ఓయూ క్యాంపస్ లోని ఇంజినీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థి ప్రపంచంలోనే అత్యుత్తమ కంపెనీల్లో ఒకటైన అడోబ్, అధ్యక్షుడిగా, ముఖ్య కార్యనిర్వహణాధికారి స్థాయికి ఎదిగిన శంతను నారాయణ్ కు గౌరవ డాక్టరేట్ అందజేశారు. గవర్నర్ చేతుల మీదుగా ఆయన గౌరవ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. పీహెచ్డీ పూర్తి చేసిన 1024 మంది విద్యార్థులు ముఖ్య అతిథి శంతను నారాయణ్, ఓయూ వీసీ ప్రో. రవిందర్ చేతుల మీదుగా పట్టాలు అందుకున్నారు. విద్యార్థుల ఉత్తేజం, కేరింతలతో ఠాగూర్ ఆడిటోరియం పరిసరాలు పండుగ వాతావరణం నెలకొంది. ఓయూ ఛాన్సలర్, గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ మాట్లాడుతూ. ఓయూ స్నాతకోత్సవం ద్వారా అడోబ్ సీఈఓ శంతను నారాయణ్ ను కలవటం సంతోషంగా ఉందని అన్నారు. వరుసగా మూడు సంవత్సరాలు స్నాతకోత్సవం నిర్వహించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. క్రమం తప్పకుండా విద్యాసంస్థలు స్నాతకోత్సవాలు జరుపుకోవాలని సూచించారు. ఎంతో మంది ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన అధ్యాపకులకు తలవంచి నమస్కరిస్తున్నాని అన్నారు. విద్యార్థుల జీవితాలకు అధ్యాపకులు దిక్సూచిగా నిలుస్తారని చెప్పుకొచ్చారు. జీవితం సవాళ్లతో కూడుకుంటుందని ప్రతి సవాల్ ను అధిగమించినప్పుడే అద్భుతాలు సృష్టించగలమని అన్నారు. ఎలాంటి సందర్భంలోనైనా అత్మస్థైర్యాన్ని కోల్పోవద్దని ప్రతి సందర్భంలోనూ ధైర్యంతో, సంతోషంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రతి విభాగంలోనూ బంగారు పతకాలు అందించేందుకు దాతలు, పారిశ్రామికవేత్తలు, పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని గవర్నర్ పిలుపునిచ్చారు. విజయానికి ఎలాంటి దగ్గరి దారులు లేవని శ్రమ, పట్టుదల ద్వారానే విజయతీరాలకు చేరుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ స్వతహాగా ప్రేరణ పొందుతూ. ఎదగాలని అన్నారు. ముఖ్య అతిథి, గౌరవ డాక్టరేట్ పొందిన అడోబ్ సీఈఓ శంతను నారాయణ్ మాట్లాడుతూ. ఓయూతో తన కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందని స్పష్టం చేశారు. ఇక్కడ చదువుకుని ప్రపంచ అగ్రగామి సంస్థకు నాయకత్వం వహించటం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరికీ ఉన్నత స్థాయికి ఎదిగే సామర్థ్యం ఉంటుంది. ప్రతి ఒక్కరూ కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. అడోబ్ ఉత్పత్తుల్లో అడోబ్ ఫొటోషాప్ అత్యంత ప్రాచుర్యం పొందిందని గుర్తు చేశారు. వినూత్న ఆలోచలతో 42ఏళ్ల క్రితం అమెరికా వెళ్లానని, ఉస్మానియాలో చదివిన రోజులను గుర్తు చేసుకున్నారు. వృత్తిపరమైన ప్రపంచంలో విజయాలు, ఆవిష్కరణలకు అంతులేని అవకాశాలున్నాయని గుర్తు చేశారు. మార్పును స్వీకరిస్తూ. ఉద్దేశాలకు కట్టుబడి. స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మేధోపరమైన ఆలోచనలతో ఎంచుకున్న మార్గానికి నాయకత్వం వహించే దిశగా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఓయూ వీసీ ప్రో. రవిందర్ మాట్లాడుతూ.ఓయూ ప్రపంచ స్థాయిలో ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.ఓయూలో చదువుకుని ప్రపంచ గర్వించే స్థాయికి ఎదిగిన శంతను నారాయణ్ కు గౌరవ డాక్టరేట్ అందించటం గర్వంగా ఉందని వెల్లడించారు. ఈ సందర్భంగా గవర్నర్ తమిళిసై సౌందర రాజన్,అడోబ్ సీఈఓ శంతను నారాయణ్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఓయూ అభివృద్ధి కోసం 21 పాయింట్ ఫార్ములాతో తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ పి. లక్ష్మినారాయణ, పాలకవర్గ సభ్యులు, 12 ఫ్యాకల్టీల డీన్లు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రో.రాములు,అడిషినల్ కంట్రోలర్స్, అధ్యాపకులు పాల్గొన్నారు. పలువురు విద్యార్థులు ఆర్ట్స్ కళాశాల వద్ద ఫొటోలు దిగారు.



చిన్నపాక అరుణ ఉస్మానియా యూనివర్సిటీలోని ఫ్యాకల్టీ ఆఫ్ సోషల్ సైన్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ లో 2018 ఆగస్టున అడ్మిషన్ పొందారు. ఎంపోర్మెంట్ ఆఫ్ దళిత్ ఉమెన్ పాలసీ ఇనిషియేటివ్‌లు అండ్ దేర్ ఇంప్లిమెంటేషన్ ఇన్ నల్గొండ డిస్టిక్. తెలంగాణ స్టేట్ అనే అంశంపై తన పరిశోధన కొనసాగించింది. మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 83వ ఓయూ కాన్వకేషన్ లో ప్రపంచ ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ అడోబే అధినేత శాంతన్ నారాయణ్ చేతుల మీదుగా అత్యున్నత విద్య అయిన పిహెచ్డి పట్టా పొందినారు. అత్యంత వెనుకబాటుకు గురైన దళిత సామాజిక వర్గంనికి చెందిన ఆమె బాల్యమంతా సంక్షేమ హాస్టల్లో ఉండి చదువుకొని నేడు వందేళ్ళ చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ నుండి పిహెచ్డి పట్టా పొందినందుకు ఆమెకు కుటుంబ సభ్యులు, మిత్రులు శుభాకాంక్షలు తెలియజేశారు... ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ విజయం సాధించడానికి తన భర్త R.N.శంకర్ సహకారం తోనీ సాధ్యమైందని ఆమె అన్నారు. తన భర్తకు కృతజ్ఞతలు తెలియజేశారు..



ఓయూలోని ఠాగూర్ ఆడిటోరియంలో జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ 83వ యూనివర్సిటీ స్నాతకోత్సంలో ప్రభుత్వ పాలన శాస్త్రం విభాగంలో ఆమిరెడ్డిపల్లి గ్రామం నారాయణపేట మండలనికి సంబంధించిన కే రాజేందర్ వైస్ ఛాన్స్లర్ డి రవీందర్ ముఖ్య అతిథిగా వచ్చిన చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ . అడోబే* అధినేత శాంతన్ నారాయణ్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చి,పేదరికం ఎదుర్కొని అనేక కష్టనష్టాలు అధిగమించి ప్రతిష్టత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీహెచ్డీ అత్యున్నత డిగ్రీ పొందడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇందుకు సహకరించిన అధ్యాపకులకు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



# టీం సాయిప్రసాద్ జోలికి రావొద్దు

**ఆల్వాల్, విశాలభారతి:** బీజేవైఎం జాతీయ కోశాధికారి సాయిప్రసాద్ ను భయభ్రాంతులకు గురిచేస్తే సహించేది లేదని మాజీ సైనికుల అసోసియేషన్ సభ్యులు మోహన్ పాటక్ నవీన్ ముదిరాజ్ హెచ్చరించారు. గురువారం బొల్లారం పరిధిలో మాజీ సైనికులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీం సాయికి ఎన్నికలో మాజీ సైనికుల పూర్తి మద్దతు ఉంటుందని చెప్పారు. టీం సాయి చేసే మంచి పనులు చూసి ఓర్వలేకనే కొంతమంది రాజకీయ నాయకుల స్వార్థ ప్రయోజనాల కోసం హత్యాయత్నానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఏ రాజకీయ పార్టీ అయినా టీం సాయిని జోలికి వస్తే మేము ఎంతకైనా తెగిస్తామని హెచ్చరించారు. దేశ రక్షణ కోసం బార్డర్లో పనిచేసిన తమకు ఒక మాజీ సైనికుని కుమారుని ఎలా కాపాడుకోవాలో పేర్కొన్నారు. జోలికి వస్తే మాత్రం ఊరుకునే ప్రసక్తే లేదని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎచ్. ఎస్. చౌహాన్, మోహన్ పాతక్, నవీన్ ముదిరాజ్, డి.కె. సింగ్, కుమార్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి పానుగంటి మహేష్ కుమార్ రాజీనామా?



**మేడ్చల్ విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఏ బ్లాక్ ఎస్సి సెల్ అధ్యక్షుడు పానుగంటి మహేష్ కుమార్ రాజీనామా చేస్తున్నట్టు స్థానికంగా చర్చ సాగుతుంది. మహేష్ ఏ బ్లాక్ ఎస్సి సెల్ అధ్యక్షుడు కొన్ని సంవత్సరాలుగా పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అనుచరుడు మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షుడుగా ఉంటూ దళిత వర్గల్లో మంచి గుర్తింపు సంపాదించి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం వ్యక్తికి విలువలు ఇవ్వకుండా అవమానపరుస్తున్నారని కొత్తగా పార్టీలోకి వచ్చిన వారిని అందలం ఎక్కించుకోవడం వారి ముందు అవమానంగా సీనియర్ నాయకులను పట్టించుకోవడం సమంజసం కాదని దానివల్ల మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు రాజీనామా చేయబోతున్నట్లు తెలుస్తోంది.



# శంకరన్న గెలుపుకై కృషి చేద్దాం

- **రాములు గౌడ్**
- **కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం**
- **ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న సీనియర్ నాయకులు**

**కొందుర్గు,విశాలభారతి:** షాద్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీర్ల పల్లి శంకర్ గెలుపుకై కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాములు గౌడ్ అన్నారు. మంగళవారం కొందుర్గు మండల కేంద్రంలోని వివిధ వార్డులలో కార్యకర్తలు చాలా కాలం తర్వాత రెట్టింపు ఉత్సాహంతో ఆరు గ్యారంటీ హామీ పథకాలను గడప గడపకు తెలియజేస్తూ మహిళలకు, వృద్ధులకు, రైతులందరికి, అందించే పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తూ కాంగ్రెస్ పార్టీని భారీమెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కావలి యాదయ్య, గంట్ల మనోహర్,జిబి క్రిష్ణ, బోరిగ నరేందర్, ప్రసాద్,రమేష్, పెంటయ్య,శంకర్, నర్సింలు, కృష్ణయ్య, రామస్వామి, మైనార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కారు గుర్తుకే ఓటేద్దాం - బీఆర్ఎస్ పార్టీ నే గెలిపిద్దాం



శేరిలింగంపల్లి,విశాలభారతి: శేరిలింగంపల్లిలో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తామని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు.ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే గా గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం కాలనీ వాసులు ముక్త కంఠంతో నినదించారు.హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని లేక్ వ్యూ కాలనీ లో ప్రభుత్వ విప్ శ్రీ ఆరెకపూడి గాంధీ కుమారుడు ఆరెకపూడి పృధ్వీ గాంధీ, కుమర్తె ప్రణీత, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మంగళవారం ప్రచారాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిది ఏండ్లలో చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు చెప్పారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి తోడ్పడే విధంగా మ్యానిఫెస్టో ఉందని,సబ్బండ వర్గాల ప్రజలకు ఉపయోగంగా ఉందన్నారు.రాబోయే ఎన్నికల్లో విజయం తధ్యమని,బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం




**సికింద్రాబాద్, విశాలభారతి:** ఆంధ్ర మహిళా సభ కాలేజ్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ లో మంగళవారం జాతీయ ఐక్యత దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి ఇందిరా ప్రసంగిస్తూ జాతీయ స్వేచ్ఛ కోసం కృషిచేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క గౌరవార్థం ఆయన జయంతిని మనం జాతీయ ఐక్యత దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. అంతేకాకుండా మనం ఎటువంటి భేద భావాలు లేకుండా అందరూ సమానం అన్న భావన తోటి కలిసిమెలిసి ఉండాలి అని విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల బోధన బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో విద్యార్థులు అనేక సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కళాశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.

# ప్రజల బిఆర్ఎస్ నుంచి విముక్తి కల్పిస్తామంటున్నారు

- **స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు.**
- **చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డిల రాకతో కాంగ్రెస్ కు కొత్త వెలుగు**
- **షాద్ నగర్ లో "రాహుల్ గాంధీ" కి పెద్ద ఎత్తున స్వాగతం పలుకుదాం.**
- **షాద్ నగర్ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి "వీర్లపల్లి శంకర్"**



**షాద్ నగర్,విశాలభారతి:**షాద్ నగర్ నియోజకవర్గంలో అధికార పార్టీ నియంతృత్వ పోకడలను అరాచకాలను ఇన్నాళ్ళు భరించిన ప్రజలు ఇక షాద్ నగర్ కు బిఆర్ఎస్ నుంచి విముక్తి కల్పిస్తామంటూ స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీతో కలిసి వస్తున్నారని, ఎక్కడికి వెళ్లిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని షాద్ నగర్ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అన్నారు.మంగళవారం షాద్ నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డిలతో కలిసి వీర్లపల్లి శంకర్ మాట్లాడారు.బుధవారం సాయంత్రం 6 గంటలకు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ షాద్ నగర్ వస్తున్నారని, తన ఎన్నికల ప్రచారం కోసం ఆయన ఇక్కడికి రావడం తాము చేసుకున్న అదృష్టమని అన్నారు. గత పది ఏళ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వ పోకడల కారణంగా ఎన్నో కష్టాలను ప్రజలతో సహా అనుభవించామని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రజల నుండి స్వచ్ఛందంగా వస్తున్న స్పందన చూస్తే అర్థమవుతుందని, ఇక కాంగ్రెస్ విజయం ఖాయమైపోయిందన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి రాకతో నియోజకవర్గంలో ఒక కొత్త వెలుగు వచ్చిందని అన్నారు. ప్రజలు బిఆర్ఎస్ పాలనపై తిరగబడే రోజులు ఆసన్నమయ్యాయని అన్నారు.

**రాహుల్ పర్యటనను విజయవంతం చేద్దాం.**

కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ బుధవారం పర్యటనను విజయవంతం చేద్దామని శంకర్ పిలుపు నిచ్చారు. సాయంత్రం షాద్ నగర్ పట్టణంలో 6 గంటలకు కేశంపేట చౌరస్తా రోడ్డు నుండి మెయిన్ రోడ్డు మీదుగా చౌరస్తాకు చేరుకుంటారని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరపున భారీ ప్రచారం స్వయంగా నిర్వహించబోతున్నారని వీర్లపల్లి శంకర్ వివరించారు. నియోజకవర్గం నుండి ప్రజలు కార్యకర్తలు అభిమానులు పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు అన్ని వర్గాలు, మహిళలు పెద్ద ఎత్తున తరలిరావాలని, కాంగ్రెస్ పార్టీకి బాసటగా నిలవాలని వీర్లపల్లి శంకర్ కోరారు.మొట్టమొదటిసారి పార్టీ అధినేత తన నియోజకవర్గంలో ప్రచారం చేయబోతున్నారని ఇది ఎంతో అదృష్టమని వీర్లపల్లి శంకర్ అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బాబర్ ఖాన్, జమ్రుద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.





# బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులు

**స్వాగతం పలికిన గూడెం మధుసూదన్ రెడ్డి**

**పటాన్ చెరు,విశాలభారతి:** రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ పటాన్ చెరు అభ్యర్థి, స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డికి యువ ఓటర్లు మద్దతు ప్రకటించారు.

సోమవారం సాయంత్రం పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు జీవన్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్, సీతారామపురం కాలనీ చెందిన 70 మంది యువ ఓటర్లు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అభిషేక్ రాజ్, ప్రవీణ్, వరుణ్, చందు, బద్రి సుశాంత్, పాండు, మనోజ్, కార్తీక్, వంశీ గులాబీ కండువాలు కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అశోక్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కారెక్కిన ఆటో డ్రైవర్లు, యూనియన్ నాయకులు..**

సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం పని చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఈదుల నాగులపల్లి, వెలిమల గ్రామాలకు చెందిన 50 మంది ఆటో డ్రైవర్లు, యూనియన్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి నాయకత్వంలో మంగళవారం పార్టీ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్ల కష్టాలు తనకు తెలుసునని, వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. రాబోయే రోజుల్లో ఆటో డ్రైవర్ల అందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం అందించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అశోక్, నాయకులు శంకర్, మంగలి వినోద్, ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రకుమార్, ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు జైపాల్, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం

**కొందుర్గు,విశాల భారతి:**రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కొందుర్గు మండల పరిధిలోని లాలపేట,ఉమ్మెంత్యాల గ్రామాలలో బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో సాధించిన అభివృద్ధి, రైతులకోసం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు మరిన్ని పథకాలు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి మరొకసారి ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పోతురాజు జంగయ్య,రామకృష్ణ, రాజేష్ పటేల్,శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి,మానయ్య,పోతురాజు గోపాల్, దర్గా రామచంద్రయ్య, రెడ్డి నర్సింలు, రాజా రమేష్ రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దేశ ఐకమత్య సమగ్రతకు పటేల్ విశేష కృషి

**జిల్లా కలెక్టరేట్లో రాష్ట్రీయ ఏక్తా దివస్లో జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ.**



**మేడ్చల్, విశాలభారతి:** దేశసమగ్రత, ఐకమత్య భద్రత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ విశేష కృషి చేశారని ఈ విషయంలో ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకొని దేశ భద్రతకు కృషి చేయాలని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ అన్నారు. రాష్ట్రీయ ఏక్తా దివస్ను పురస్కరించుకొని మంగళవారం జిల్లా అధికారులు, సిబ్బందితో ఈ మేరకు ప్రతిజ్ఞ చేయించారు. దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడడానికి అంకితభావంతో కృషి చేస్తామని, తోటి వారందరిలో ఈ భావనను పెంపొందించేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తానని, సర్దార్ వల్లభాయ్ పటేల్ దార్శనికతతో దేశానికి సమకూరిన అంతర్గత భద్రతను పటిష్టపరిచేందుకు తోడ్పాటును అందిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో రాంమోహన్, ఆయా శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాగోల్‌లో పోలీసుల భారీ ఫ్లాగ్ మార్చ్

**ప్రజలు ఎలక్షన్ల నిర్వహణకు సహకరించాలని పిలుపు**

**నాగోల్ , విశాల భారతి:** రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్లు సురక్షిత,స్వేచ్ఛాయుత, శాంతి యుత వాతావరణంలో సక్సెస్‌ఫుల్‌గా జరగాలని, అందుకు ఎలాంటి ఆకృత్యాలకు తావు లేకుండా చూడాలని ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని నాగోల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సీఐఎస్ఎఫ్‌బృందంతో మంగళవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. నాగోల్ శుభం కన్వెన్షన్ హాల్ నుంచి మొదలై సర్వే నెంబర్ 58, ఫతుల్లా గూడా, బండ్లగూడ ఎక్స్ రోడ్, ఆనంద నగర్ క్రాస్ రోడ్ నుంచి జీఎస్ఐ వరకు 5 కిలోమీటర్ల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడీసీపీ కోటేశ్వరరావు, ఏసీపీ జానకి రెడ్డి, నాగోల్ ఎస్ హెచ్వో వెంకటేశ్వర్లు, ఎల్బీనగర్ ఎస్ హెచ్ఓ అంజిరెడ్డి, చైతన్యపురి ఎస్ హెచ్ఓ నాగార్జున, సరూర్ నగర్ ఎస్ హెచ్ఓ శ్రీనివాస్, డీఐలు , డీఎస్ఐలు, ఎస్ఐలు, సీఐఎస్ఎఫ్‌బృందం తో కలిసి 50 ర్యాంకులు మొత్తం వందమందికి పైగా కేంద్ర ,రాష్ట్ర పోలీసు బలగాలు ఫ్లాగ్ మార్చ్ లో పాల్గొన్నారు .

# జిన్నారం మండలంలో ఎమ్మెల్యే జిఎంఆర్ కు మద్దతుగా ప్రచారం



- మాదారం, నల్తూర్, లక్ష్మీపతి గూడెం, కోడకంచి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం
- పాల్గొన్న యాదమ్మ మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరువిశాలభారతి :** బిఆర్ఎస్ పార్టీ పటాన్ చెరు అభ్యర్థి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి మద్దతుగా మంగళవారం జిన్నారం మండలంలో బీఆర్ఎస్ శ్రేణులు గడపగడపకు ప్రచారం నిర్వహించారు. జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, వెంకటేశం గౌడ్ గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి యాదమ్మ, గూడెం మధుసూదన్ రెడ్డి సతీమణి కల్పన, యువ నాయకులు గూడెం విక్రమ్ రెడ్డి, గూడెం సంతోష్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులతో కలిసి జిన్నారం మండలం మాదారం, నల్తూర్ లక్ష్మీపతి గూడెం, కొడకంచి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. పటాన్ చెరు ప్రగతిరథ సాధకుడు ఎమ్మెల్యే జిఎంఆర్ నాయకత్వంలో గత పది సంవత్సరాలలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడపగడపకు వివరించారు. వారితో పాటు సర్పంచులు, ఎంపీటీసీలు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# బిఆర్ఏస్ నేతలపై కాంగ్రెస్ నేతల ఫిర్యాదు

**మేడిపల్లి,విశాలభారతి:** ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తూ ఎన్నికల నియమావళిని తుంగలో తొక్కుతున్న బీఆర్ఎస్ పార్టీ నేతలపై కఠిన చర్యలు తీసుకోని ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికల నిర్వహణ ఉండేలా చూడాలని కాంగ్రెస్ పార్టీ పీర్జాదీగూడ మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి కోరారు.ఈ మేరకు గత రెండు రోజుల క్రితం పీర్జాదీగూడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి అధ్వర్యంలో ఓటర్లను ప్రభావితం చేసేందుకు గాను జనసమూహంతో సమావేశం ఏర్పాటు చేసి మందు పార్టీ ఏర్పాటు చేసారని ఈ సమావేశానికి పీర్జాదీగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,మల్లారెడ్డి కోడలు ప్రితి రెడ్డిలు కూడా హాజరయ్యారని ఓటర్లను ప్రలోభాలకు గురి చేశారనే విషయం సామజిక మద్యమాలలో చక్కర్లు కొట్టిందని దీనిపై ఎన్నికల విధులలో ఉన్న అధికారులు కూడా ఫిర్యాదు చేశారని కంటితిడుపు చర్యగా ఒకరిద్దరిపై కేసులు నమోదు చేశారని అసలు బాధ్యులైన వారిపై కేసు ఎందుకు నమోదు చెయ్యలేదని ప్రశ్నించారు.ఈ సంఘటనను ఇలాగే వదిలేస్తే ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్దీ బీఆర్ఎస్ పార్టీ ప్రలోభాలు ఇంకా ఎక్కువ అవుతాయని వాపోయారు.ఎన్నికల నియమావళి బీఆర్ఎస్ నేతలకు ఎందుకు వర్తించదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.బహిరంగంగా ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తుంటే ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికల నిర్వహణ ఏలా సాధ్యమవుతుందని అవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికై బీఆర్ఎస్ పార్టీ నేతల అరాచకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం మేడిపల్లి పోలీసులకు వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు వంగేటి ప్రభాకర్ రెడ్డి,ఓబీసీ సెల్ అధ్యక్షుడు ఎర్ర ఐలేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ రమేష్,మజార్,ఉదయ్ రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
05
బుధవారం,
01 నవంబర్ 2023
హైదరాబాద్



# కాషాయ సైన్యం బలమెంటో నిరూపిద్దాం

- సోషల్ మీడియాలో అలర్ట్‌గా ఉండాలి
- బీజేపీ అధికారంలోకి వస్తే ఉచిత విద్య, వైద్యం
- మహేశ్వరం ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు

**మహేశ్వరం, విశాల భారతి:** మన కాషాయదళం బలమెంటో.. డిసెంబర్ 3న వచ్చే ఫలితాల్లో తెలుస్తుందని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. కలిసికట్టుగా నెలరోజులు పనిచేస్తే తప్పకుండా ఘన విజయం సాధిస్తామని తెలిపారు. ఇవాళ బడంగ్ పేట, మీర్పేట్ కార్పొరేషన్ల నుంచి భారీ ఎత్తున బీజేపీలో చేరారు. మామిడిపల్లి, జిల్లెలగూడకు చెందిన వందలాది మంది యువకులకు కాషాయం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అందెల శ్రీరాములు. ఈ సందర్భంగా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ... అధికార పార్టీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా.. బీజేపీనే విజయం సాధిస్తుందన్నారు. సోషల్ మీడియా వారియర్స్ అప్రమత్తంగా ఉండి కేంద్రం అమలు చేస్తున్న పథకాలు, బీజేపీ అధికారంలోకి వస్తే ఉచిత విద్య, వైద్యం అందిస్తామని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అందెల సూచించారు.ఈ కార్యక్రమంలో బడంగ్ పేట కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, వేణుగౌడ్, నరేష్ యాదవ్, గణేష్, నయీం, మల్లేష్, కాశీరామ్ యాదవ్, తిరుపతిరెడ్డి సహా పలువురు బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకి బెయిల్ పై విడుదల

**హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే గాంధీ**



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** స్కిల్ డెవలప్మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి షరతులతో కూడిన బెయిల్ మంజూరు అయింది. చంద్రబాబు అనారోగ్య కారణాల రీత్యా బెయిల్ ఇస్తున్నట్లు ఏపీ హైకోర్టు పేర్కొంది.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ చంద్రబాబుని అభిమానించే మాలాంటి ప్రతి ఒక్కరికి ఇది ఎంతో ఆనందించదగ్గ శుభ పరిణామమని,చివరికి న్యాయం గెలుస్తుందన్నారు.

చంద్రబాబుకి మద్దతుగా ఆయన అభిమానులు,ఇక్కడ చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో, క్యాండిల్ ర్యాలీలో ,గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో మేము సైతం పాల్గొని ఖండించటం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడుకి మద్దతుగా పోరాడిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నానని గాంధీ తెలిపారు. చంద్రబాబు మీద పెట్టిన కేసులు ఏవీ నిలబడేవి కావని గుర్తు చేశారు.ఈ కేసుల నుండి ఆయన కడిగిన ముత్యంలా బయటకి వస్తారని ఆశిస్తున్నట్లు ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు.73 ఏళ్ళ వయసులో ఆయన ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని బెయిల్ మంజూరు చేయడం సంతోషించే విషయం అన్నారు.

# ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

**బిజెపి స్టేట్ కార్యవర్గ సభ్యులు చాతిరి పార్థసారథి సగర..**



ముషీరాబాద్,విశాల భారతి: బ్రిటిష్ పరిపాలన కాలంలో భారత దేశ స్వాతంత్ర సమర పోరాటంలో పాల్గొన్న ఎందరో ప్రముఖుల్లో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఒకరని బిజెపి స్టేట్ కార్యవర్గ సభ్యులు చాతిరి పార్థసారథి సగర పేర్కొన్నారు. స్వాతంత్రనంతరం ఎన్నో సంస్థానాలను భారతదేశంలో విలీనం కావడానికి కృషిచేసిన ఉక్కుమనిషి పటేల్ అని కొనియాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా మంగళవారం తన కార్యాలయం నుండి పత్రిక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్ లాంటి సంస్థానాలు దేశంలో విలీనం చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. దేశ విభజన అనంతరం జరిగిన అల్లర్లను అణిచివేయడంలో తన చాకచక్యాన్ని చాటుకున్నారని అందుకే ఉక్కుమనిషి అని పేరు పొందారని గుర్తు చేశారు. దేశ ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సాంఘిక ఉద్యమాలను చేపట్టారని, రాజకీయ రంగంలోనూ ఎన్నో పదవులు చేపట్టి దేశ ప్రజలను ఆకట్టుకోవడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు.





# బిఆర్ఎస్ అంటేనే సంక్షేమం

- బిఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం
- బిఆర్ఎస్ అభ్యర్థి అంజయ్యయాదవ్

షాద్ నగర్,విశాలభారతి: బిఆర్ఎస్ అంటేనే ప్రజల సంక్షేమం కోసం కృషి చేసే ప్రభుత్వమని, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న బిఆర్ఎస్ పార్టీ మరోసారి ఎన్నికల లో విజయం దక్కించుకొని హ్యాట్రిక్ సాధించడం ఖాయమని షాద్ నగర్ బిఆర్ఎస్ అభ్యర్థి అంజయ్యయాదవ్ అన్నారు. మంగళవారం షాద్ నగర్ నియోజకవర్గం చౌడమ్మగుట్టతండా,అన్నారం, రామేశ్వరం, రాయికల్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి ఆగవద్దు, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలంటూ అభ్యర్థించారు.

సీఎం కేసీఆర్ తోనే అభివృద్ధి సాధ్యమని, మూడోసారి ప్రజలు బిఆర్ఎస్ కే పట్టం కట్టాలని కోరారు. బీఆర్ఎస్ మ్యాని ఫెస్టో నిరుపేదలకు వరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామన్నారు. ఆయా కార్యక్రమాలలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# సమైక్య స్ఫూర్తి సర్దార్ వల్లభాయ్ పటేల్

**ఘనంగా జయంతి ఉత్సవాలు.**



ముషీరాబాద్,విశాల భారతి: సమైక్యస్ఫూర్తిని నింపిన స్వాతంత్ర భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గాంధీనగర్ డివిజన్ అధ్యక్షులు రత్న సాయిచంద్ ఆధ్వర్యంలో మంగళవారం టిఆర్టి బి ఎం ఎస్ కార్యాలయం వద్ద నిర్వహించిన జయంతి ఉత్సవాలకు స్థానిక కార్పొరేటర్ పావని వినయ్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు డి ఎస్ రెడ్డి, టి గోపాల్, వినయ్ కుమార్ హాజరై పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశాన్ని ఏక ఖండంగా తీర్చిదిద్ది మనలో సమైక్య స్ఫూర్తి నింపి ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు యాదగిరి గౌడ్, మొహమ్మద్, పి నర్సింగ్ రావు, సురేష్, నరసింహ, లక్ష్మణ్ యాదవ్, ఆనంద్ రావు, దోనేటి సత్యం, తేజ తదితరులు పాల్గొన్నారు.





# బాబు విడుదల శుభపరిణామం

- ఓయూలో 1116 కొబ్బరికాయ కొట్టిన సీబీఎన్ ఫ్యాన్స్
- తలారి శ్రీనివాసరావు
- బాణసంచా కాల్చి, మిఠాయి లు పంచుకున్న ఫ్యాన్స్

**సికింద్రాబాద్, విశాలభారతి:** నారా చంద్రబాబు నాయుడు విడుదలైతే 1116 కొబ్బరికాయలు కొట్టి మొక్కున్న చంద్రబాబు నాయుడు ఫ్యాన్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు, ఓయూ పరిశోధన విద్యార్థి తలారి శ్రీనివాసరావు మంగళవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటం ఎదుట 1116 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా బాబు విడుదల శుభపరిణామం అని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం చంద్రబాబు చిత్రపటానికి బూడిద గుమ్మడికాయతో దిష్టి తీశారు. ఇది బాబు అభిమానులకు పండుగ రోజని, భువనేశ్వరి అమ్మ చేపట్టిన యాత్రతో నిజం గెలిచిందని అధికారం అడ్డం పెట్టుకొని వ్యవస్థలను ఎన్నో రోజులు నియంత్రణ చేయలేరన్నారు.ఈ కార్యక్రమంలో సతీష్ గౌడ్,వినోద్, గోపీ, మల్లేష్,మురళీ, మధు, సతీష్,మహేష్, ప్రవీణ్,సుదర్శన్, నరేష్, ప్రసాద్, సురేష్, వెంకటేష్, నాగరాజు, ప్రేమ్,శంకర్, విక్కీ, పరశురాం, జానకి, పండు ,కొండల్,విద్యార్థులు పాల్గొన్నారు.